www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

శనివారం | 01 | ఫిబ్రవరి | 2025

పేజీలు 8

## అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలుకు కృషి

- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా - వనమానగర్‌లో 30 కుటుంబాలు సిపిఐలో చేరిక



2 లో

# సంక్షోభం వీడని రియల్ వ్యాపారం..!



-ఆర్థిక ఇబ్బందుల్లో వ్యాపారులు

-మందకొడిగా విక్రయాలు

ప్రజాపక్షం/ఖమ్మం : రియల్ ఎస్టేట్ వ్యాపారం సంక్షోభాన్ని వీడలేదు. రాష్ట్రంలో పరుగులు పెట్టిన రియల్ వ్యాపారం ఒక్కసారిగా చతికిలబడింది. హైదరాబాద్‌లో ఓ బిల్డర్ ఆత్మహత్య ఘటన తర్వాత మళ్లీ రియల్ వ్యాపారంపై చర్చ మొదలైంది. ఏడాది కాలంగా పూర్తిగా స్తబ్ధత అవరించింది. బిఆర్ఎస్ పాలన చివరి మూడు నెలల్లో ప్రారంభమైన ఈ సంక్షోభం నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం గట్టేక్క లేదు. కొనుగోలు, అమ్మకాలు ఒక దశలో

మిగతా 2లో..

## పేదల ఆశలు ఫలించేనా..?

-నేడు కేంద్రంలో నిర్మలమ్మ పద్దు

-ధరలపై నియంత్రణేది...?



ప్రజాపక్షం/ఖమ్మం : పేదలు కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నారు. దశాబ్ద కాలంగా పేదలను విస్మరించి సంపన్నుల పక్షాన నిలబడుతున్న కేంద్రం ఈసారైనా పేదలకు ఉపకరించేవిధంగా బడ్జెట్‌ను ప్రవేశపెడుతుందన్న ఆశతో ఉన్నారు. రూ. 50లక్షల కోట్లతో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ధరల నియంత్రణకు సంబంధించి చర్యలు తీసుకోకపోతే సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడుతుంది. వ్యవసాయ రంగం కుదేలవుతున్న నేపథ్యంలో వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రోత్సాహకాలు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి సంబంధించి ఉపాధి రంగాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సి ఉంది. ప్రైవేటు తప్ప ప్రభుత్వ పరంగా ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోవడంతో దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుంది. అదే సమయంలో యువశక్తి కూడా నిర్వీర్యమవుతుంది. కార్పొరేట్లకు పట్టం కట్టే నిర్మలమ్మ పద్దు ఈసారైనా పేదల వైపు చూస్తుందా అని పలువురు ఎదురు చూస్తున్నారు. శనివారం ప్రవేశపెట్టే బడ్జెట్ ఏ పక్షానికి మొగ్గుతుందో వేచి చూడాలి.

## నిధులు కరువు.. నిర్వహణ బరువు..!

అప్పలతో నెట్టుకొస్తున్న పంచాయతీ కార్యదర్శులు



ప్రజాపక్షం/చింతకాని : గ్రామపంచాయతీలకు పల్లెప్రగతితో పాటు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు ఆగిపోయాయి. పాలకవర్గం పదవీకాలం ముగిసి ఏడాది పూర్తయింది.పల్లెల్లో బోరుబావుల మరమత్తులు, ట్రాక్టర్లకు డీజిల్ కొనుగోలుకు , పారిశుధ్ద్య నిర్వహణ,ఇతర పనులకు పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి పెట్టాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఇప్పటికే పలువుర పంచాయతీల

మిగతా 2లో..

## కూలీల ట్రాక్టర్ బోల్తా..



-ఒకరి మృతి

-15 మందికి తీవ్రగాయాలు,

9 మందికి స్వల్పగాయాలు

ప్రజాపక్షం/బోనకల్‌: మండల కేంద్రంలో వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై సాగర్ కెనాల్ సమీపంలో కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడడంతో ఓ మహిళ అక్కడిక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళితే..మండలంలోని బోనకల్‌కు చెందిన 25మంది వ్యవసాయ కూలీలు వత్సవాయి మండలంలో మిర్చికోతకు వెళ్లివస్తుండేవారు. గురువారం ఉదయం 8 గం.ల సమయంలో వత్సవాయి వ్యవసాయదారుని ట్రాక్టర్‌లో డ్రైవింగ్‌లో అనుభవంలేని యువకుడు 25 మంది కూలీలను వత్సవాయికి తీసుకునిపోతుండగా కెనాల్ సమీపంలో వాహనాన్ని క్రాస్ చేసే ప్రయత్నంలో పల్టీ కొట్టింది.

మిగతా 2లో..

# సంక్షోభం వీడని రియల్ వ్యాపారం..!

**(మొదటిపేజీ తరువాయి)**
పూర్తిగా నిలిచినా ఇప్పుడు అడపా దడపా నడుస్తున్నాయి. రియల్ వ్యాపారులతో కిక్కిరిసే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు వెలవెలబోతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి సగానికి మించి గండిపడిందన్న ప్రచారం జరుగుతుంది. రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసి ప్లాట్ల విక్రయాన్ని ప్రారంభించిన రియల్ వ్యాపారులు పూర్తిగా నష్టపోయారు. హైదరాబాద్‌తో పోటీ పడిన ఖమ్మం రియల్ ఎస్టేట్ రంగం కూడా కుదేలైంది. స్థిరాస్థి వ్యాపారంపై పెట్టుబడి పెడితే పెట్టుబడికి నష్టం రాదన్న వాదన ఈ సంక్షోభం ముందు నిలబడకపోవడంతో పెట్టుబడి పెట్టి స్థలాలను కొనుగోలు చేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదు. అప్పులు తెచ్చి రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టిన వారు పూర్తిగా నష్టపోయారు. ఎంతకైనా సరే విక్రయిద్దామని ఆలోచన చేసినా కొనుగోలు చేసేవారు కనిపించడం లేదు. వడ్డీలు చెల్లించలేక, ఉన్న స్థలాలను విక్రయించుకోలేక నానా ఇబ్బందులుపడుతున్నారు. ఖమ్మం నగరంలోనే 25 వేల మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉన్నారు. వీరంతా క్రయ, విక్రయాల మీద ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే మరింత ఇబ్బందులు పడక తప్పదన్న భావనతో ఆవేదనకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించి హైదరాబాద్ సహా పలు నగరాల్లో కోట్ల రూపాయల విలువైన ఆస్తుల క్రయ విక్రయాలు జరుగుతున్నాయి కానీ మధ్యతరగతి ప్రజలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడంతో వ్యాపారం సంక్షోభాన్ని



ఎదుర్కొవడానికి కారణమైంది. ఇదిలా ఉండగా రియల్ ఎస్టేట్ వ్యాపారం సంక్షోభంలో కూరుకుపోవడంతో ఘర్షణలు ప్రారంభమయ్యాయి, అప్పుడు ఓ ధర ఇప్పుడు మరో ధర ఉండడంతో క్రయ విక్రయదారుల మధ్య వివాదాలు తలెత్తుతున్నాయి. ఈ పంచాయతీలు పోలీస్ స్టేషన్ వరకు చేరుతున్నాయి. ఖమ్మంలో ఓ రియల్ ఎస్టేట్ వెంచర్‌కు సంబంధించిన వివాదం తీవ్ర స్థాయిలో చర్చనీయాంశమైంది రాష్ట్ర ప్రభుత్వం ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకునేందుకు ఏమైనా చర్యలు చేపడుతుందన్న ఆలోచన కూడా కొందరి మదిలో ఉంది. తమ ఆర్థిక స్థాయికి మించి అప్పులు తెచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టిన వారి పరిస్థితి దయనీయంగా మారింది. ఏమి చేయాలో అంతు పట్టక సతమతమవుతున్నారు.

# నిధులు కరువు..నిర్వహణ బరువు..!

**(మొదటిపేజీ తరువాయి)**
నిర్వహణకు చేతి నుంచి రూ.లక్షల్లో వ్యయం చేశారు.

**కేంద్రం నుంచి రావట్లే...**
ఉమ్మడి జిల్లాలోని 1068 గ్రామపంచాయతీలకు ప్రతినెలా పల్లెప్రగతి కింద రూ.523 కోట్ల మేర నిధులు విడుదలయ్యేవి. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థికసంఘం నిధులు వచ్చేవి. నీతిఅయోగ్ కమిషన్ సిఫార్సులతో పాలకవర్గాలు లేని పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో ఆ నిధులు విడుదల కాని పరిస్థితి నెలకొంది. ఏడాది కాలంలో నాలుగు నెలల కింద రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు మాత్రమే పంచాయతీల ఖాతల్లో జమయ్యాయి. ఆ నిధులను ట్రాక్టర్ల రుణవాయిదాల చెల్లింపునకు వినియోగించారు.

**ఎన్నికలు నిర్వహిస్తేనే...**
ఇటీవల నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలకు సైతం కార్యదర్శులు అప్పులు తెచ్చి టెంట్లు వేయించారు. ఖమ్మం కు కూత వేటు దూరంలో ఓ కార్యదర్శి ప్రామిసరీ నోటు రాసిచ్చి అప్పులు తెచ్చి గ్రామపంచాయతీ నిర్వహణ చేపడుతోంది.భవిష్యత్తులో నిధులు రాకుంటే పరిస్థితి ఏమిటనే ఆందోళనలో వారు ఉన్నారు. ప్రత్యేకాధికారులు నెలకోసారి కూడా పంచాయతీల ముఖం చూడకపోగా అప్పులు తెచ్చి ఖర్చుచేసిన బిల్లులు పేమెంట్ చెక్కుల సంతకాలకు పర్సంటేజ్‌లు కావాలంటున్నారని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలకు ఎన్నికలు త్వరగా నిర్వహించి నిధులు మంజూరు చేస్తేనే ప్రగతికి అడుగులు పడనున్నాయి. అధికారులు మాత్రం పంచాయతీల ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదిస్తున్నామని చెబుతున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని మాచిన్‌పేట గ్రామపంచాయతీ జనాభా 1500 పారిశుద్ధ్యం , ట్రాక్టర్ నిర్వహణకు నిధుల్లేక కార్యదర్శి రూ.2లక్షల అప్పు తెచ్చి వ్యయం చేశాడు. నెలవారీ ఖర్చు సుమారు రూ.1.75లక్షలు అవుతుంది.ట్రాక్టర్ డీజిల్ కొనుగోలుకు నిధుల్లేక కార్యదర్శి పాట్లు పడుతున్నారు.చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామపంచాయతీ జనాభా 2040 పారిశుద్ధ్యం , ట్రాక్టర్ నిర్వహణ,వీధి లైట్ల నిర్వహణ బోర్ల రిపేర్‌కు నిధుల్లేక కార్యదర్శి రూ.4లక్షల అప్పు తెచ్చి వ్యయం చేసింది.కొణిజర్ల మండలంలోని అన్నవరం గ్రామపంచాయతీ జనాభా 650 పారిశుద్ధ్యం , ట్రాక్టర్ నిర్వహణకు నిధుల్లేక కార్యదర్శి రూ.40 అప్పు తెచ్చి వ్యయం చేశాడు. ట్రాక్టర్ డీజిల్ కొనుగోలుకు నిధుల్లేక కార్యదర్శి పాట్లు పడుతున్నాడు. గ్రామ పెద్దలను కలిసి నిధులు సమకూర్చాలని కోరుతున్నాడు.సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామపంచాయతీ జనాభా.4200 పారిశుద్ధ్యం, ట్రాక్టర్ నిర్వహణకు ప్రతి నెలా రూ.1.50లక్షల వ్యయం అవుతోంది.గతంలో పల్లెప్రగతి కింద ప్రతి నెలా రూ. 4.35 లక్షల వరకు నిధులు మంజూరయ్యేవి. ప్రస్తుతం నిధులు లేక బోరుబావుల మోటార్ల మరమత్తులు, అత్యవసర పనుల నిమిత్తం రూ. 7.5 లక్షలు అప్పుతెచ్చి కార్యదర్శి పనులు చేపట్టాడు. రూ.5లక్షల విద్యుత్తు బిల్లులు బకాయి ఉంద్లి.భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం లచ్చగూడెం గ్రామపంచాయతీ జనాభా1220 నెలవారీ రూ.25 వేల ఖర్చు వస్తుంది. గతంలో పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా నెలవారీ రూ.1.6లక్షలు పడేవి .దీనిలో ట్రాక్టర్ నెలవారీ కిస్తు,సిబ్బంది జీతభత్యాలు,పారిశుద్ధ్యం అత్యవసర పనులకు ఖర్చు చేసేవాళ్లం. ఇప్పుడు ట్రాక్టర్ కిస్తులు కట్టడం లేదు. ఇప్పటి వరకు రూ. 1.35 లక్షలు అప్పు తెచ్చి పంచాయతీ లో పనులు నిర్వర్తిస్తున్నా.

# కూలీల ట్రాక్టర్ బోల్తా..

**(మొదటిపేజీ తరువాయి)**
దీంతో కూలీలంతా మురుకునీటిలో పడి, ట్రాక్టర్ ట్రక్కు మీద పడింది. అటుగా వెళ్తున్న వాహనదారులు, సమీపంలోని గ్రామస్థులు జెసిబి సాయంతో ట్రక్కును తీసి క్షత్రగాత్రులను మొదటగా మండల ప్రాథమిక కేంద్రానికి, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రధాన ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో బోనకల్‌కు చెందిన యార్లగడ్డ వరమ్మ(60) అక్కడిక్కడే మృతి చెందగా, 15 మందికి తీవ్రగాయాలయ్యాయి కాగా, పదకొండు మందికి స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను హుటాహుటిన ఖమ్మం ప్రధానసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో నిమ్మగడ్డ సుబ్బమ్మ, మరీదు శైలజ, ఆత్మకూరి మహాలక్ష్మి, యార్లగడ్డ సీతయ్య, లింగ సుశీల, లింగం నాగమణి, ఆత్మకూరి సీతయ్య, తంబాల దుర్గ, మరీదు పద్మ, షేక్ మస్తాన్‌బీ, మరీదు ధనలక్ష్మి, గాలి కోటేశ్వరి, గద్దె పుల్లమ్మ, మోర్ల కృష్ణయ్య, మరీదు సత్యంలకు తీవ్ర గాయాలయ్యాయి.

**–ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి పొంగులేటి...**

ఈ ప్రమాదంలో మృతి చెందిన మృతురాలు యార్లగడ్డ వరమ్మకు తెలంగాణ డిప్యూటీ సిఎం మల్లు భట్టీవిక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఖమ్మం ప్రభుత్వాసుత్రి అధికారులకు ఫోన్ ద్వారా సూచించారు. మాజీ జడ్పీ ఛైర్మన్ లింగాల కమలరాజు వైద్యం పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతురాలికి రూ.20 లక్షలు, తీవ్ర గాయాల పాలైనవారికి రూ.10 ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన టీం జిల్లా ఇన్‌చార్జీ పెద్దప్రోలు కోటేశ్వరరావుకు ఫోన్ ద్వారా వివరాలు తెలుసుకొని, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతురాలిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్‌కుమార్, ఆత్మకమిటీ ఛైర్మన్ కర్నాటి కోటి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకెన పవన్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సురభి వెంకన్న, సభ్యులు తేనే వెంకటేశ్వర్లు, తమ్మారపు వెంకటేశ్వర్లు, రేగళ్ల శ్రీనివాసరావు, కటికల శ్యామ్ బాబు తదితరులు నివాళులర్పించారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలుకు కృషి

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు సారథ్యంలో కృషి చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్‌లో శుక్రవారం చుంచుపల్లి మండలం పెనగడప గ్రామపంచాయితీ పరిధిలోని వనమానగర్‌కు చెందిన 30 కుటుంబాల వారు సిపిఐలో చేరారు. వీరికి ఎర్రజెండాలను కప్పిన సాబీర్ పాషా పార్టీలోని ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సంక్షేమ ఫలాలు ప్రతీ కుటుంబానికి చేర్చాలన్నదే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమన్నారు. రాజకీయాలకు తావులేకుండా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అందుతాయని చెప్పారు. అధికారులు ఇందుకోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సింగరేణి స్థలాల పేరుతో పేదల ఇండ్లు ఖాళీ చేయించి వారిని నిర్వాసితులను చేసే పనులు సింగరేణి మానుకోవాలన్నారు. సంస్థకు అవసరం లేని స్థలాలను ప్రభుత్వానికి అప్పగించి పేదలకు మేలు చేయాలన్నారు. సింగరేణి నిర్వాసిత కుటుంబాలకు పరిహారంతో పాటు ప్రస్తుత ధరలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ గృహవసతి కల్పించే బాధ్యత యాజమాన్యం తీసుకోవాలన్నారు. పార్టీలో చేరుకున్న నూతన సభ్యులు ప్రజలకు సేవలందించాలని కోరారు. సిపిఐలో చేరిన ముఖ్యుల్లో దొమ్మేటి శ్రీనివాస్, తోట నవీన్, బోళ్ల సాయికుమార్, గుండ్ల రమేష్, తమ్మిశెట్టి సురేష్, వేముల నాగమణి, తోట స్వరూప తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, చలిగంటి శ్రీనివాస్, మండలకార్యదర్శి వాసిరెడ్డి మురళీ, జి వీరస్వామి, ఎస్ నాగేశ్వరరావు, నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, మల్లేష్, తిరుపతి, మన్నెం భాస్కర్ కట్టా శంకర్, ఉదయ్, భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# నాగేశ్వరరావు సేవలు ఎనలేనివి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఆర్టిసిలో నాగేశ్వరరావు వివిధ హోదాల్లో పనిచేసి సంస్థకు ఎనలేని సేవలు అందించారని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ తెలిపారు. ఆర్టిసిలో 36 సంవత్సరాలు వివిధ హోదాల్లో పనిచేసి ఖమ్మం రీజియన్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్)గా పదవి విరమణ పొందుతున్న నాగేశ్వరరావుకు శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ నాగేశ్వరరావును శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్బంగా ఆర్‌ఎం మాట్లాడుతూ 36 ఏళ్ల పాటు ఆర్టిసిలో అంకితభావంతో పనిచేసి సంస్థకు ఎనలేని సేవలు అందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్లు భవాని ప్రసాద్, జీఎన్ పవిత్ర, డిపో మేనేజర్లు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసి ఛైర్మన్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన యరగర్ల హన్మంతరావును తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఛైర్మన్ యరగర్ల హన్మంతరావును సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా రోశయ్య, కోశాధికారి కొప్పుల నర్సింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బారీ మల్సూర్, కన్వీనర్ కోడి లింగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జడ మల్లేష్, కార్పొరేటర్ ముక్కల కమల, నాయకులు సారిక రాము, రెడ్డెబోయిన కన్నయ్య,ముత్తబోయినఆదినారాయణపాల్గొన్నారు.

# నా రాజకీయ జీవితం సండ్రతోనే..

## మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ కూసంపూడి

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** తన రాజకీయ జీవితం సండ్రతోనే అని, సండ్ర అడుగుజాడల్లోనే తాను నడుస్తానని, తన ఐదేళ్ల పదవీకాలంలో తనకు అన్నలా, తండ్రిలా వెన్నంటి నిలిచిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జీవితాంతం రుణపడి ఉంటానన్నారు మాజీ మున్సిపాలిటీ ఛైర్మన్ కూసంపూడి మహేష్. పట్టణంలోని మాధురి



ఫంక్షన్ హాల్ లో మున్సిపాలిటీ పాలకవర్గ వీడ్కోలు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సండ్ర మాట్లాడుతూ పదవీకాలం ముగిసినా మీ అందరూ ప్రజాసేవలో భాగస్వాములు కావాలన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషిచేయాలని కోరారు. ముందుగా గడిచిన ఐదు సంవత్సరాల్లో ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించినందుకు ఛైర్మన్ కూసంపూడి మహేష్, కౌన్సిలర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఛైర్మన్ కూసంపూడి మహేష్, పాలకవర్గ సభ్యులు ఐదేళ్లుగా నిరంతరం కృషి చేశారని కొనియాడారు. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ఐదేళ్లలో రూ.125 కోట్ల మంజూరు చేశారని తెలిపారు. పదవితో సంబంధం లేకుండా ప్రజాసేవలో నిరంతరం కృషి చేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభించి తగిన పదవులు వరిస్తాయన్నారు. రాబోయే కాలంలో ప్రజాసేవలో ఉంటూ మరెన్నో పదవులు సాధించాలని కోరుకుంటునానన్నారు. అనంతరం ఒక్కొక్క కౌన్సిలర్ కు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఐదేళ్ల కాలంలో ప్రజలకు సుపరిపాలన అందించినందుకు ఆయన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణా రెడ్డి , మాజీ ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, మాజీ జెడ్పిటిసి కూసంపూడి రామారావు, వార్డ్ కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ కమ్యూనిస్టు లాలయ్య

**-నాల్గవ వర్థంతి సభలో బాగం**



**ప్రజాపక్షం/కొణిజర్ల :** సుదీర్ఘ కాలం పాటు కమ్యూనిస్టు పార్టీకి వివిధ రూపాల్లో సేవలు అందించిన అచ్చెన లాలయ్య నిస్వార్థ కమ్యూనిస్టు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ పురోగతి కోసం పెద్దమునగాల గ్రామాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అచ్చెన లాలయ్య నాల్గవ వర్థంతి సభ మండల పరిధిలోని పెద్దమునగాల గ్రామంలో జరిగింది. ఆయన స్మారక స్తూపం వద్ద సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ అనేక అటుపోట్లను తట్టుకుని లాలయ్య కమ్యూనిస్టుపార్టీ పక్షాన నిలబడ్డారన్నారు. కేసులను సైతం లెక్కచేయకుండా ప్రజల పక్షాన నిలిచిన లాలయ్య ఆశయ సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. మారిన రాజకీయ పరిస్థితుల్లో అవకాశవాదం పెరిగి పోయిందని పదవులు, సంపాదన కోసం విలువలకు తిలోదకాలు ఇస్తున్నారని హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలుగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, సిపిఐ, రైతు సంఘాల నాయకులు పివిరావు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మోదుగు చిన్నవెంకటి, పాపగంటి సుదర్శన్, వెంకటయ్య, తలారి పాపయ్య, అచ్చెన శ్రీను, ఏపూరి భాస్కర్‌రావు, పిచ్చయ్య పాల్గొన్నారు.

# క్రీడలకు తోడ్పాటు ప్రశంసనీయం

**-చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి**
**-ప్రిన్సిపాల్ సునీత**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్:** క్రీడలకు ప్రోత్సాహం అందించడం ప్రశంసనీయమని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలు అభినందనీయమని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. గురుకుల పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న పగిడిమళ్ల యశస్విని జాతీయ క్రికెట్‌కు ఎంపికైంది. ఆర్థికంగా వెనకబడిన కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న పరిశ సీతారత్నం ట్రస్టు ఛైర్మన్ పరిశ పుల్లయ్య యశస్వినికి ఆర్థిక ప్రోత్సాహం అందించడంతో పాటు అండగా నిలుస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ఆర్థిక సాయాన్ని, జాతీయ స్థాయికి ఎంపికైనందుకు జ్ఞాపికను అందజేశారు. శుక్రవారం గురుకుల ధరుకుల గురుకుల పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్య సాధనకు అనుగుణంగా అడుగులు వేయాలన్నారు. క్రీడలు జీవితంలో ఒక భాగమని విద్యతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తిని పెంచుకోవాలని పుల్లయ్య కోరారు. రూ. 15వేల ఆర్థిక సాయాన్ని, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మోదుగు రమేష్‌బాబు, అధ్యాపకులు జయంతి, వాసుకి శుభమంగళ, ఎస్‌జిపిఏటి జిల్లా ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, గ్రంథ పాలకురాలు భూక్యా తారా, యశస్విని తండ్రి కమలారావు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చికి గిట్టుబాటుధర కల్పించాలి

**-క్వింటాకు రూ. 22 వేలు ధర ఇవ్వాలి**
**-రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందరావు**



**ప్రజాపంక్షం/కొణిజర్ల :** గంపెడాశలతో మిర్చిసాగుచేసిన రైతులకు పండించిన పంటకు గిట్టుబాటుధర రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం మిర్చిరైతులకు క్వింటాకు రూ 22 వేలు మద్దతుధర కల్పించి మిర్చి రైతులను ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రం కొణిజర్లలో శుక్రవారం తండు సోమయ్య అధ్యక్షతన జరిగిన రైతుసంఘం సమావేశంలో వారు మాట్లాడారు. లక్షల రూపాయలు అప్పులుతెచ్చి పెట్టుబడిపెట్టి పంటపండిస్తే పంటచేతికొచ్చేముందు ఒకేసారి మిర్చిధర పడిపోవడంతో రైతుల్లో నిరాశకు లోనై ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టి మిర్చికి రూ 22 వేలు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. మిర్చిరైతులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు స్వర్ణ రమేష్, వెంపటి పరుశురాములు, మాచర్ల నాగభూషణం, తోటపల్లి సీతారాములు, యాసా వెంకటేశ్వర్లు, దద్దిపినేని వెంకటేశ్వర్లు, పాపగంటి సుదర్శన్, బండారు వెంకన్న, చింతల ఆదిరెడ్డి, దేరంగుల లక్ష్మయ్య, కొమ్మినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బంది పెన్ డౌన్



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** గత మూడు నెలల నుంచి రాష్ట్రంలోని ఉపాధి హామీ సిబ్బందికి జీతాలు రాకపోవటంతో రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు గురువారం సత్తుపల్లి మండలంలోని ఉపాధి హామీ సిబ్బంది (ఏపిఓ, ఈసీ, టీఏ, ఎస్. సిఓ, ఎస్) పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓకి ఉపాధి హామీ సిబ్బంది వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 10న శివాలయం జాతరకు వేలం పాట



**ప్రజాపక్షం/ మధిర :** ఫిబ్రవరి 10న శివాలయం జాతరకు వేలం పాట నిర్వహించనున్నట్లు మధిర తహశీల్దార్ రాళ్లబండి రాంబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక శివాలయంలో ఈ నెల 26న మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతరపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ వేలం పాట పాడే రోజు పాడిన వారు సగం నగదును చెల్లించాలని, మిగితా సగం నగదును ఈ నెల 15వ తేదీలోగా చెల్లించాలని తెలిపారు. జాతరలో ఏర్పాటు చేస్తున్న జాయింట్ వీల్‌కి పెద్దలకు, పిల్లలకు రూ.100, పిల్లల ఐటమ్స్‌కు రూ.50 ధరను నిర్ణయించినట్లు తెలిపారు. శివరాత్రి జాతరకు ఏ విధమైన ఫ్రీ పాసులు లేవని తెలిపారు. మహాశివరాత్రి జాతర విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు, అధికారులు, నాయకులు, విలేకరుల సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐ మధు, ఆలయ ఈఓ జగన్మోహన్‌రావు, కమీషనర్ సంపత్కుమార్, టౌన్ ఎస్సై సంధ్య, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకులపై కేసు కొట్టివేత



**ప్రజాపక్షం/ఖమ్మం :** విధులకు ఆటంకం కలిగించారని 16 మంది సిపిఐ నాయకులపై పెట్టిన కేసును ఖమ్మం అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏపూరి బిందుప్రియ శుక్రవారం కొట్టివేశారు. 2014 సంవత్సరంలో మమత సమీపంలోని సాగర్ కాలువ కట్టలపై పేదలు ఏర్పాటు చేసుకున్న గుడిసెలను పోలీసులు అక్రమంగా తొలగిస్తున్న సమయంలో సిపిఐ నాయకులు అడ్డుకున్నారని తమ విధులకు ఆటంకం కలిగించారని అప్పటి పోలీసులు కేసు నమోదు చేశారు. పూర్తి విచారణ తర్వాత కేసును కొట్టివేశారు. ఈ కేసులో ఉన్న సిపిఐ సీనియర్ నాయకులు మేకల సంగయ్య, ఎన్. రమాదేవి లు మరణించగా మిగిలిన వారిని నిర్దోషులుగా తేల్చారు. ఈ కేసులో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, జక్కుల లక్ష్మయ్య, ఉపేందర్, ఎల్లయ్య, స్వర్ణ ప్రశాంత్, జి. రవి, ఎ. శివ, సామ్రాజ్యం, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు. ఓరుగంటి శేషగిరిరావు ముద్దాయిల తరుపున వాదించారు.

## ఇంటి పన్ను వసూళ్లపై స్పెషల్ డ్రైవ్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్‌లో ఇంటిపన్ను వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని ఇంటిపన్ను, ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల కొరకు కమాన్ బజార్, కస్బాబజార్ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బిల్ కలెక్టర్లు టీ షర్ట్, టోపీలు ధరించి రెండు బృందాలుగా ఏర్పడి దుకాణ యజమానులను కలిసి ఇంటిపన్ను, పంపుపన్ను, ట్రేడ్ లైసెన్స్‌ను వెంటనే చెల్లించాలని కోరారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో మూడు లక్షలు వసూలు చేసినట్లు కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. కమర్షియల్ ప్రాంతాలైన గాంధీచౌక్, బైపాస్ రోడ్డు, గట్టయ్య సెంటర్ ప్రాంతాల్లో రేపు, ఎల్లుండి కూడా స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. సకాలంలో ఇంటిపన్ను, పంపుపన్ను, ట్రేడ్ లైసెన్స్ చెల్లించి నగరాభివృద్ధికి ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు.

## రోడ్లపై దుకాణాల తొలగింపు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు, తోపుడుబండ్లను, డబ్బా కొట్లను కార్పోరేషన్ అధికారులు తొలగించారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ అధికారులు డిఆర్‌ఎఫ్ సిబ్బందితో కలిసి యూనివర్సిటీ పిజి కాలేజీ నుంచి బైపాస్ రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలను, పండ్ల వ్యాపారుల తోపుడుబండ్లు, డబ్బా కొట్లను తొలగించారు. రోడ్లపై డబ్బా కొట్లు, దుకాణాలు, తోపుడుబండ్లు పెట్టడం వల్ల వాహన దారులకు ఇబ్బందులు కలగడంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. రోడ్లపై ఎటువంటి దుకాణాలు, బడ్డికొట్లు ఏర్పాటు చేయవద్దని సూచించారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని నాల్గవ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పారిశుధ్య పనులను నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. శుక్రవారం నాల్గవ డివిజన్‌లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా 30 మంది వర్కర్లతో ఏర్పాటు చేసిన పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలువలు, రోడ్లు, ఓపెన్ ప్లాట్లను శుభ్రం చేయుటకు ప్రత్యేక డ్రైవ్‌ను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. కాలువలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా, చెత్తచెదారం లేకుండా శుభ్రం చేయాలన్నారు. శుభ్రం చేసిన వెంటనే చెత్తను ట్రాక్టర్ల ద్వారా తరలించాలన్నారు. రోడ్ల మీద ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రపర్చాలన్నారు. ఖాళీ ప్లాట్లలో చెత్త లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత యజమానులదేనని చెత్త ఉన్న ప్లాట్ల యజమానులకు నోటీసులు జారీ చేయాలన్నారు. మున్సిపల్ సిబ్బంది ఆ ప్లాట్లను శుభ్రం చేసి ఖర్చు, జరిమానాను యజమాని నుంచి వసూలు చేయాలని శానిటరీ సూపర్‌వైజర్‌కు సూచించారు.

## బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** బాలలను పనిలో పెట్టుకుంటే తీవ్రమైన చర్యలు తప్పవని జిల్లా కార్మిక శాఖ అధికారి చల్లా వెంగమాంబ హెచ్చరించారు. మండల కేంద్రంలో శుక్రువారం వివిధ దుకాణాలో, హోటలలో విస్రృత తనీఖీలు నిర్వహించారు. ఓ దుకాణంలో కార్మికుడు కు తక్కువ రులి ఇస్తున్నందుకు సదరు యాజమాని పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.....కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతనాలు అందించాలని సూచించారు. కార్మికులతో నిబంధనలకు లోబడి పనిచేయలన్నారు. కనిస వేతనాల చట్టాం ప్రతీ ఒక్కరూ అమాలు చేయాల్సిదేనని పేర్కోన్నారు. ప్రతా దుకాణం వద్ద బాల కార్మికులు లేరని బోర్డును ఏర్పటు చేయాలని అదేశించారు. ఎక్కడైనా నిబందనలకు విరుద్దంగా బాలార్మికులను పనిలో పెట్టుకుంట్టే సహించేది లేదని హెచ్చరించారు. ఆలాంటి సంఘటనలు ఎక్కడైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావలని సూచించారు. బాల కార్మిక రహిత సమజం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కొరారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గోన్నారు.

## చెత్తకుప్పల్లో మగ్గుతున్న బాల్యం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** బడిలో సందడి చేయాల్సిన బాల్యం చెత్తకుప్పల్లో మగ్గిపోతోంది. పుస్తకాలు చేత పట్టాల్సిన ప్రాయం యాచనలో కూరుకు పోతుంది. పాపం, పుణ్యం తెలియని చిన్నారులు మురికి కూపాల్లో సమిదలై పోతున్నారు. తల్లిదండ్రుల సంరక్షణలో ఆనందంగా గడపాల్సిన చిన్నారులు వీధిన పడి చెత్త కాగితాలు ఏరుకుంటూ జీవితం సమిధలు చేసుకుంటున్నారు. దీనికి కారణం పేదరికం, సామాజిక వెనుకబాటు తనం, తల్లి దండ్రుల ఆదరణ కోల్పోవడం దురలవాళ్లకు బానిసలుగా మారడం ఇలా కారణాలు ఏమైనా చిన్నారుల బంగారు బాల్యాన్ని చిదిమేస్తున్నాయి. బాలల జీవితం చిన్నా భిన్నం కావడానికి పేదరికమే ప్రధాన కారణం అవుతుంది. మూడు పూటలా తినడానికి తగినంత ఆదాయం లేక ఉపాధి కొరవడి చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లల్ని ఏదో పనిలో చేర్పిస్తున్నారు. తల్లిదండ్రులు విడిపోవడమో, దురలవాట్లకు అలవాటు పడి పిల్లల్ని సరిగ్గా పట్టించుకోకపోవడమో, కుటుంబంలో గొడవలతో పిల్లల్ని పట్టించుకోకుండా గాలికి వదిలేయడం చేస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో చాలా మంది పిల్లలు వీధి బాలలుగా జీవితం గడుపుతున్నారు.

## ఆదమరిస్తే.. ఎగిరి పడాల్సిందే...

### సిమెంట్ స్పీడ్ బ్రేకర్లతో రోజూ ప్రమాదాలు



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండల పరిధిలోని సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ వద్ద ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న వంతెన సమీపంలో రోడ్డుకి ఇరువైపులా సిమెంట్‌తో ప్రమాద భరితంగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు ఆదమరిస్తే ఎగిరి పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటిని అధికారులు నిబంధనలకు విరుద్ధంగా సిమెంట్‌తో భారీగా ఏర్పాటు చేయడంతో పాటు రహదారికి ఇరువైపులా లోతైన గుంతలు ఉండటంతో ప్రమాదాలకు కారణమవుతోంది. జూలూరుపాడు వినోభానగర్ గ్రామాల మధ్య ప్రధాన రహదారి మీదుగా సీతారామ ప్రాజెక్ట్ వెళుతుండటంతో ప్రధాన రహదారిపైవంతెన నిర్మిస్తుండటంతో రహదారి పక్క నుండి రోడ్డు ఏర్పాటు చేశారు. నియంత్రిక సూచికలను చిన్నగా పెట్టంతో పాటు దగకు వచ్చే దాక స్పీడ్ బ్రేకర్లు కన్పించకపోవడంతో ప్రతి రోజూ ద్విచక్ర వానదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కార్లు, చిన్న వాహనాల ఇంజన్లు స్పీడ్ బ్రేకర్లకు తగులుతున్నాయని వాహన దారులు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి స్పీడ్ బ్రేకర్‌ను తొలగించి చిన్నగా నియంత్రికలను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## సబ్బతి మంగాయమ్మ మృతి పట్ల సంతాపం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) సబ్బతి విష్ణుమూర్తి, సీనియర్ పాత్రికేయులు సబ్బతి శివమూర్తి మాతృమూర్తి సబ్బతి మంగాయమ్మ (78) శుక్రవారం హైద్రాబాద్ నగరంలోని ఓ ప్రముఖ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆమె అకాల మృతి పట్ల పలువురు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## రామదాసు వారసులు పట్టువస్త్రాల అందజేత

**ప్రజాపక్షం/నేలకోండపల్లి :** ఈ నేల 0 నుంచి 3 వరకు నేలకోండపల్లి లోని ధ్యాన మందిరంలో జరిగే రామదాసు జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రువారం ఆయన పదో తరం వారసులు కంచర్ల శ్రీనివాసురావు పట్టు తస్త్రాలను అందించారు. తొలుత రామదాసు ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ జయంతి ఉత్సవాలకు పట్టు వస్త్రాలను అర్చకులు సావిత్రి రమేష్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేలకోండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్,భక్తరామదాసు విద్యుత్ కళ పిఠం ప్రతినిదులు సాదు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, మహాళ మండలి అధ్యక్షురాలు గండికొట వెంకటలక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను ఎండకట్టాలి

**ప్రజాపక్షం/ తల్లాడ :** కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండ కట్టాలని సిఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు పిలుపునిచ్చారు. తల్లాడ మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హమాలీ కార్మికుల జనరల్ బాడీ యూనియన్ సమావేశం అధ్యక్షులు కె.వెంకటేవ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని, మరోవైపు కార్పొరేట్ మతోన్మాద శక్తులను అభివృద్ధి చేయటానికి దుర్మార్గమైన చర్యలను మోడీ అనుసరిస్తున్నారని దుయ్యబట్టారు. కార్మిక వర్గంపై కక్షకట్టి 44చట్టాలను 4కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో సిఐటియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు పి.రమ్య, మండల కన్వీనర్ ఎస్కే. మస్తాన్, జిల్లా నాయకులు అయినా రామలింగేశ్వర రావు, హమాలీ యూనియన్ బాధ్యులు ఎస్‌కె.జాని, రమేష్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



**ప్రజాపక్షం/మణుగూరు:** మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని టియుసిఐ అనుబంధ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం. రాజేందర్, రాష్ట్ర నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మణుగూరు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు,129 న్సిపాలిటీలలో సుమారు 60 వేల మంది కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ పనిచేస్తున్నారని, పట్టణాలను శుభ్రంగా ఉంచి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడుతున్నారని అన్నారు. శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి అయిన నేటి కాలంలో మున్సిపల్ కార్మికులు అపరిశుభ్రమైన ప్రాంతాలలో పని చేస్తూ రోగాల బారిన పడి అనేకమంది చనిపోతున్నారని అన్నారు. పర్మినెంట్ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు ఒకే కమైన పనిచేస్తే వారి వేతనాలలో కూడా వ్యత్యాసం ఉండరాదని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వాలు అమలు చేయకపోవడం సరైంది కాదన్నారు. మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు పొందుతున్న వేతనాలతో నేడు పెరిగిపోతున్న ధరలతో బోటా బోటీగా బతుకు బండి లాగిస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికీ రక్షణ పరికరాలను అందించాలని కోరారు. కార్యక్రమంలో నరసింహారావు, నాగేశ్వరరావు, నరేందర్, లక్ష్మి నారాయణ, రాజు, గురువయ్య, సతీష్, సరస్వతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1 నుండి సింగరేణి వ్యాప్తంగా పేపర్ లెస్ విధానంపై శిక్షణ



**ప్రజాపక్షం/మణుగూరు:** జిఎం కార్యాలయ సమావేశం మందిరంలో మణుగూరు ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ టి.లక్ష్మి పతి గౌడ్ అధ్యక్షతన ఏప్రిల్ 1 వ తేదీ నుండి సింగరేణి వ్యాప్తంగా అమలు కానున్న పేపర్ లెస్ విధానం పై ఏరియా ఉన్నత అధికారులకు, ఆయా విభాగాల అధికారులకు సింగరేణి కాలరీస్ ఐటి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర ప్రసాద్, డిజిఎం (ఐటి), పిఎం ఈఆర్పి మాట్లాడుతూ ఇప్పటి వరకు సింగరేణి వ్యాప్తంగా ఉత్తర, ప్రత్యుత్తరాలు, సర్క్యులర్‌లు, కాగితాల పైన జరుగుతూ ఉన్నాయి. ఇక పై అన్ని రకాల ఉత్తర, ప్రత్యుత్తరాలు ఎస్ఏపి ద్వారా మాత్రమే జరగడానికి ఎస్ఏపి ఫైల్ మేనేజ్మెంట్ సిస్టమ్ అనే ప్రోగ్రాం ను తయారు చేయడం జరిగింది. దీని వినియోగం వలన సమయం చాలా వరకు ఆదా అవడమే కాక కాగితం వాడకం పూర్తిగా తగ్గించుకోవచ్చు. అందుకే యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకొని మొదటి విడతలో అన్ని ఏరియాల సంబంధిత అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ ప్రక్రియ వల్ల సమాచారం మొత్తం ఆన్లైన్ లో ఎల్లప్పటికి భద్రంగా ఉంటుంది కాబట్టి ఇక పై ఈ నూతన విధానాన్నే కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్, ఏజి ఎం(సివిల్) డి వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి మణుగూరు ఓసిక శ్రీనివాస చారి, డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్, ఏఎస్ఓ డి. వెంకట రామారావు, డిజిఎం (పర్చేస్), శ్రీనివాస మూర్తి, డిజిఎం(ఐఈడా), కే వెంకట్ రావు, డిజిఎం(ఓసు స్టోర్స్) పి రామకృష్ణ, డిజిఎం(కేసిహెచ్‌పి) మధన్ నాయక్, డా. శేషగిరి రావు, ప్రాజెక్ట్ మేనేజర్ (పికేఓసియ) డి రాంబాబు, సెక్యూరిటి ఆఫీసర్ కే శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజ్ , మేనేజర్ ఎంవిటిసి నాగేశ్వర రావు, మేనేజర్(ఐటి ) ఈఆర్పి, కిరణ్ కుమార్, సీనియర్ ఐటు ప్రోగ్రామర్ సాయిల సురేశ్, సీనియర్ ఐట్ ప్రోగ్రామర్ ఈఆర్పి, శంకర్ , సర్వే అధికారి సర్వర్ నబీ, జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ రవి శ్రీనివాస్, ప్రోగ్రామ్మర్(ఐటిప) ఈఆర్పి రమ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని కులస్తులకు ఏజెన్సీ చట్టాలు పూర్తిగా అమలు చేయాలి



**ప్రజాపక్షం/కరకగూడెం:** ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న నేతకాని కులస్తులకు ఏజెన్సీ చట్టాలు పూర్తిగా అమలు చేస్తున్నట్లు అసెంబ్లీ, పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టాలని కోరుతూ కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి జాడి శ్రీనివాసరావు నేత వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని ఆదేశానుసారం, వారి సూచనలతో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ లో వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న మా కులస్తులకు ఏజెన్సీ చట్టాలు పూర్తిగా వర్తింపజేయాలని, మా సమస్యలను ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి లకు తెలియజేయాలని, మాకు ఏజెన్సీ చట్టాలు వర్తింపజేస్తున్నట్లు అసెంబ్లీ, పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ మొదలగు 11 నేతకాని కుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ లో అందజేసినట్లు తెలిపారు. హైదారాబాద్ లో నేతకాని విద్యార్థిని, విద్యార్థుల కోసం, ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూస్తున్న యువతి, యువకుల కోసం ప్రత్యేక హాస్టల్స్ ఏర్పాటు చేయాలనీ, నేతకాని విద్యార్థిని, విద్యార్థుల కోసం 5 వ తరగతి నుండి డిగ్రీ వరకు గురుకుల పాఠశాల మరియు కళాశాలలు హన్మకొండ, కరీంనగర్, గోదావరిఖని, ఉట్నూరు లో ప్రాంతాలలో ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను ఈ సందర్భంగా కోరుతున్నట్లు తెలిపారు.

## రేపు పాల్వంచలో జరిగే మహాసభలను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/పాల్వంచ :** ఈ నెల 2న ఆదివారం పాల్వంచలో జరగనున్న తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ (టీపీజీపీడబ్ల్యూయు) జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని టీయుసీఐ అనుబంధ టీపీజీపీడబ్ల్యూయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదులపురం గోపాలరావు, టీయుసీఐ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం పాల్వంచ కేంద్రంలోని టీయుసీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ..రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయితీల్లో 60వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. 2021వ సంవత్సరం పిఆర్సీ నివేదిక ప్రకారం అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ముప్పై శాతం పిటిమెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 60ను విడుదల చేసిందని వారు తెలిపారు. గ్రామ పంచాయితీ వర్కర్స్ సమస్యల సాధన కోసం ఫిబ్రవరి 2న పాల్వంచ కేంద్రంలో జిల్లా మహాసభలను జరుపుతన్నామని తెలిపారు. ఈ మహాసభలకు గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం, టీయుసీఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మధుసూధన్‌రెడ్డి, యాకుబ్‌షావలి హాజరవుతారన్నారు. ఈ మహాసభలలో పారిశుద్ధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వేల్పుల రమేష్, రాయల సిద్దు, నీలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు మేలు జరిగేలా అధికారులు పనిచేయాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రభుత్వం ద్వారా అమలువుతున్న పథకాలు అర్హులైన గిరిజనులకు చేరి వారికి మేలు జరిగేలా ఐటిడిఏలోని వివిధ యూనిట్ల అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం పిఓ ఛాంబర్లో ఐటిడిఏ పిఓ రాహుల్‌తో కలిసి యూనిట్ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిసిసి ద్వారా గిరిజనుల నుండి సేకరించే కరక్కాయ, విప్పపువ్వు, విషముష్టితో పాటు వివిధ ఔషధ గుణాలకు సంబంధించిన గింజలను కొనుగోలు చేయడమే కాకుండా గిరినులు వారే స్వయంగా మార్కెట్ చేసుకునేలా ప్రతీ డిఆర్‌డిపిలో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఇందు కోసం యంత్రాలు ఏర్పాటు చేసి వాటిపై మహిళలకు శిక్షణ ఇస్తామని చెప్పారు. గిరిజన పిల్లలకను విప్పపూల పై అవగాహన కల్పించి వేసవి సెలవుల్లో సేకరించేలా చేసి అలాంటి వారికి ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. వనమహోత్సవం సందర్భంగా పనస,జిడి, మునగ మొక్కలు తప్పనిసరిగా వేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. హాస్టళ్లలో మౌళిక సదుపాయల కల్పనకు పెద్దపీఠవేస్తామని, పాడైన కుక్కర్లు, వంట సామాన్లను రిపేరు చేయించాలని, గిరిజన గ్రామాల్లో రోడ్లు వేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్‌ఆర్‌ఈజిఎస్ ద్వారా వెదురు, పండ్ల మొక్కలు కూరగాయలు, ఆకుకూరలు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. వర్షపునీరు వృధా కాకుండా చిన్నచిన్న చెక్ డ్యాంలు నిర్మించుకుని నీటిని కాపాడుకోవాలన్నారు. విద్యుత్ సౌకర్యం లేని గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఐటిడిఏ పరిసరాలను ఆయన పరిశీలించారు. గ్రౌండ్‌లో వర్షపు నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఐటిడిఏ కు వచ్చే వారు సేదతీరేందుకు ముస్తాబుచేయాల్నారు. ఉద్యోగుల పిల్లలు ఆడుకునే విధంగా బ్యాట్మెంటన్ కోర్టు ఏర్పాటు చేయాలన్నారు. ఐటిడిఏ నివాస గృహాల మరమ్మత్తులకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. అనంతరం వివిధ తినుబండారాల తయారీ యూనిట్లు, కోయబొమ్మల తయారీ యూనిట్లు పరిశీలించిన ఆయన మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రాంబాబు, డిడి మణెమ్మతో వివిధ యూనిట్ల అధికారులు పాల్గొన్నారు.

## బహుముఖ సేవల్లో బత్తినేని ట్రస్టు

### -విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు హితోదిక తోడ్పాటు
### -సేవ తృప్తినిస్తుంది : నాగప్రసాద్













**ప్రజాపక్షం/ఖమ్మం :** ఒక రూపాయి తన సంపదనలో మిగిలితే ఆ రూపాయిని రెండు రూపాయలు ఎలా చేయాలన్న ఆలోచనకే ఇప్పుడు ప్రాధాన్యత పెరుగుతుంది. కానీ తాము సంపాదించిన దానిలో కొంత భాగాన్ని సమాజహితం కోసం ఖర్చు చేయాలన్న ఆలోచన చాలా గొప్పది. అదే ఆలోచనతో బహుముఖ రంగాల్లో సేవలందిస్తే అది ప్రశంసనీయం, అచరణీయం, అనుసరణీయం కూడా. బత్తినేని చారిటబుల్ ట్రస్టు అదే సేవలో ఉండి పలువురి ప్రశంసలు అందుకుంటుంది. ఒక రంగానికి పరిమితం కాకుండా వివిధ రంగాలకు సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్నారు. బత్తినేని నాగ ప్రసాద్, నీరజ దంపతుల కుమారులు ప్రకాష్, రాకేష్ ఉన్నత విద్యను అభ్యసించి విదేశాల్లో స్థిరపడ్డారు. వారు తాము సంపాదించిన దానిలో కొంత భాగాన్ని విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు తోడ్పాటునందించేందుకు ఖర్చు చేస్తున్నారు. బత్తినేని నాగప్రసాద్ బోనకల్ మండలం నారాయణపురం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించగా ఆయన సతీమణి నీరజ అదే మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన తూము ప్రకాశరావు, సుశీల కుమార్తె. తూము ప్రకాశరావు జగమెరిగిన కమ్యూనిస్టు. నాగప్రసాద్‌ది సైతం అభ్యుదయ భావాలు కలిగిన కుటుంబం. వీరి పిల్లలు తాత తండ్రుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని సేవా రంగంలో ఉన్నారు.ముఖ్యంగా విద్య రంగంలో వీరు అందిస్తున్న సేవలు పలువురి ప్రశంసలు పొందాయి. ఉన్నత విద్యను అభ్యసించే వారికి ఆర్థిక తోడ్పాటునందించడంతో పాటు విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పించేందుకు వీరి ఏజెన్సీ ద్వారా కృషి చేస్తున్నారు. ఖమ్మం ప్రాంతానికి చెందిన ఎవరైనా అమెరికాలో ఇబ్బందులు పడుతుంటే వారికి అండగా నిలిచి ఉపాధి చూపిస్తున్నారు. పేద విద్యార్థులకు చదువుకునేందుకు ఆర్థిక సాయం అందించడంతో పాటు పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడానికి తోడ్పాటునందిస్తున్నారు. వైద్య రంగానికి సంబంధించి గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడకూడదని బత్తినేని చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి ట్రస్టు ద్వారా ప్రతి నెల మొదటి ఆదివారం బోనకల్‌లో ఉచిత హెల్త్ క్యాంపును నిర్వహిస్తున్నారు. ఉచితంగా దీర్ఘకాలిక వ్యాధులకు మందులు అందిస్తున్నారు. అత్యవసర వైద్యం సాయం అవసరమైనప్పుడు స్థానిక ప్రజలు ఇబ్బందులు పడకూడదని అంబులెన్స్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ అంబులెన్స్ నిరంతరం అందుబాటులో ఉంటుంది. రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులుపడుతున్న క్రమంలో రాయన్నపేట గ్రామంలో రైతుల కోసం బత్తినేని చారిటబుల్ ట్రస్టు ద్వారా రోడ్డు నిర్మాణం చేపట్టారు. బత్తినేని నాగప్రసాద్ సేవలను చూసిన నారాయణపురం, చిన్నబీరవల్లి గ్రామాల ప్రజలు నారాయణపురం ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సొసైటీ అధ్యక్షులుగా నాగప్రసాద్ సేవలు అందించడంతో పాటు సొసైటీకి లక్షలాది రూపాయల విలువైన భూమిని కొనుగోలు చేసి విరాళంగా అందజేశారు. భవిష్యత్తులో సొసైటీ విస్తరణ, గోడౌన్ల నిర్మాణానికి ఈ స్థలం ఉపయోగపడనుంది. రాయన్నపేట గ్రామంలో శుద్ధ జలాన్ని అందించేందుకు వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. కలుషిత జలం త్రాగి ఇబ్బందులుపడకుండా రాయన్నపేట గ్రామం మొత్తం ఈ శుద్ధ జలాన్ని అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. బహుముఖ రంగాల్లో సేవలు అందిస్తున్న బత్తినేని చారిటబుల్ ట్రస్టు మరింత పురోగమించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

### సేవ తృప్తినిస్తుంది...

తమకు ఉన్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో వివిధ రంగాలకు తోడ్పాటు నందించడం తృప్తినిస్తుందని బత్తినేని చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బత్తినేని నాగప్రసాద్ తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడితే ఆ గ్రామం, ఆ కుటుంబం వృద్ధి చెందుతుందన్న ఆలోచనతోనే విద్యార్థులకు విద్యా, ఉపాధి రంగాలకు తోడ్పడుతున్నామన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినందున రైతుల ఇబ్బందులు తమకు తెలుసునని అందుకే రైతాంగ సేవలకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ప్రధానమైన సమస్య ఆరోగ్య సమస్య అని అనారోగ్యంతో ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో వైద్య సేవలను అందిస్తున్నామని వైద్య సేవలను రానున్న కాలంలో మరింత విస్తరిస్తామన్నారు. తూము ప్రకాశరావు ఆశయాలు, అభ్యుదయ భావాలతో సేవలను అందిస్తున్నామని నాగప్రసాద్ తెలిపారు.

## ఘనంగా తెలంగాణ ఉద్యమ నేత జయంతి



**ప్రజాపక్షం/చండ్రుగొండ:** తెలంగాణ ఉద్యమ నేత గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అంబేద్కర్ యూత్ మాల మహానాడు ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ సాంస్కృతిక ఉద్యమ బాటసారి కొనియాడారు. పలు ప్రజా ఉద్యమాలకు తన పాటల ద్వారా ఊపిరి నింపిన విప్లవకారుడని అన్నారు. నక్సల్ బరి ఉద్యమం తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న భారతదేశ చరిత్రలో నిలిచిపోయి వ్యక్తి అన్నారు. గద్దర్ జయంతి వేడుకల సందర్భంగా ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలన్నారు. ఈకార్యక్రమంలో బాలకృష్ణ, శంకర్, రామారావు, రాయి రాజా, నాగరాజు, బడుగు కృష్ణవేణి, సుజాత, పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థికసాయం



**ప్రజాపక్షం/అశ్వాపురం:** గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్, సోమయ్య ఆధ్వర్యంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ అశ్వాపురంలో తల్లీ, తండ్రి లేక పోవడం, ఇద్దరు లేని విద్యార్థులకు ఒక్కొక్కరికి 2000రూపాయలు చొప్పు న ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మొత్తం 24 మందికి 2000రూపాయలు చొప్పున అందించారు. తల్లీదండ్రుల లేనప్పటికీ విద్యార్థులు స్ఫూర్తితో ఈ చేయూతతో మంచిగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. అలాగే 70శాతం మార్కులు సాధించిన విద్యార్థులందరికీ బహుమతులు అందిస్తామని ఉన్నత చదువులు, చదువుకోవటానికి సహాయం చేస్తామని గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఈజిఎస్ ఉద్యోగుల నిరసన



**ప్రజాపక్షం/అశ్వాపురం:** ఎన్‌ఆర్‌జిఎస్‌లో పని చేస్తున్న ఏపీఓ, ఈసిసిఓ, ఎఫ్ఓ, ఓఎస్, కేటగిరిలలో గత 3 నెలలుగా జీతా లు, పే స్కేల్ రాక ఇబ్బంది పడుతున్నారు. ఆగిన జీతాలు, హామీలో ఇచ్చిన పే స్కేల్ వెంటనే విడుదల చేయాలని ఈజీఎస్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. స్థానిక ఎంపీడీవోకు సమస్యలతో కూడిన వినితి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఏపిఓ సీతారామయ్య, ఈసీ విజయ కుమారి, టిఏ కాంతారావు, వెంకటేష్, స్వరూప రాణి, సిఓ నర్సింహారావు, రాంబాబు, ఎఫ్ఏ మంగపతి, నర్సింహారావు, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మండల పరిధిలోని చింతపేట గ్రామంలో ఐటిసి ప్లాంటేషన్ ఏరియా మేనేజర్ జితేందర్ కుమార్ భూసార పరీక్ష గురించి స్థానిక రైతులకు క్లుప్తంగా వివరించారు. ముందుగా చెనులో జమయిల్ వేసుకునే రైతులు ఉచితంగా భూసార పరీక్ష లు మన ఐటిసి పిఎస్‌పిడి లక్ష్మీ పురం ఆఫీస్ చేయించుకోవాలన్నారు. జమయిల్ పంటలో ప్రతి సంత్సరము వాడే రసాయ నిక ఎరువులు ఎంత మోతాదులో వాడాలో, అదే విధంగా ఈ సంవత్సరం ప్లాంటేషన్ వేయాల్సిన రైతులు ముందుగా మొక్కలు బూకింగ్ చేసుకొని, జూన్, జులై నెలలో వర్షాలు పడే సమయంలో నాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణారావు, శ్రీధర్, శివ, స్థానిక రైతులు నాగేశ్వరరావు, రామారావు, నాగు, క్రిష్ణ, రాంబాబు, పెద్దన్న, వెంకటేశ్వర్లు, రమేష్, ముత్తయ్య, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కినేని నాగార్జునకు 'పద్మశ్రీ' అవార్డు ఇవ్వాలి

**ప్రజాపక్షం/పాల్వంచ :** కేంద్ర ప్రభుత్వం అక్కినేని నాగార్జునకు కూడా కళారంగంలో ఆయన చేసిన సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని ఘంటసాల అభ్యుదయ కళాసమితి పట్టణ అధ్యక్షుడు షేక్ మీరా డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆనాడు సినీ కళారంగంలో విశిష్ట సేవలందించిన స్వర్గీయ నందమూరి తారకరామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఘంటసాల వెంకటేశ్వరరావులకు పద్మశ్రీ అవార్డులు ఇచ్చిన విషయం గుర్తుచేశారు. అదేవిధంగా నేటితరం హీరోలలో చిరంజీవి, బాలకృష్ణలకు కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్, పద్మభూషణ్ ఇవ్వటంతో పాటు ఇంకా ఎందరో ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు ఇచ్చిందని తెలిపారు. అదేవిధంగా నాగార్జునకు సైతం అవార్డు ఇవ్వాలని ఆయన కోరారు. ఘంటసాలకు భారతరత్న ప్రకటించాలని కోరారు.

# సాయుధ బలగాల డీమొబిలైజేషన్ పరేడ్

## ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పి రోహిత్‌రాజు



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మీ దేవిపల్లి మండలం హేమచంద్రాపురం నందు జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నందు 15 రోజులపాటు సాగిన జిల్లా ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పి రోహిత్‌రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా ఆర్మడ్ సిబ్బంది నుండి ఎస్పి గౌరవ వందనాన్ని స్వీకరించారు. 15 రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్, ఔట్‌డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్‌లలో సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీస్‌శాఖలో పనిచేసే ప్రతిఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, బాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు. అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలిపారు. నిరంతరం విధుల్లో ఉండే పోలీస్ అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని వివరించారు. పోలీస్‌శాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి మెడల్స్ అందజేశారు. పోలీస్‌శాఖలో పనిచేస్తూ విశిష్ట సేవలందించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాకు చెందిన 260 మందికి శుక్రవారం ఎస్పీ మెడల్స్‌ను అందజేశారు. పోలీస్‌శాఖలో వారి సేవలకు గాను విభాగాల వారిగా కఠిన సేవా, ఉత్తమ సేవా పతకాలతో పాటు యాంత్రిక్ సురక్షా సేవా పతకాలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ పరేడ్ మదానం నందు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, ఎస్సై, సిఐలు నాగరాజు, శ్రీనివాస్, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు, హోంగార్డ్లు ఆర్ఐ నర్సింహారావు, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైరాలో ఫ్లెక్సీల తొలగింపు

**ప్రజాపక్షం కథనానికి స్పందన**




చిరు వ్యాపారులకు శాపంగా మారిన ఫ్లెక్సీలు ఏర్పాటు

-నెలలు తరబడి తీయని ఫ్లెక్సీలు
-జీవనోపాధి కోల్పోతున్న చిరు వ్యాపారులు

ప్రజాపక్షం/వైరా: వైరా రింగు రోడ్డు వద్ద ఏర్పాటు చేస్తున్న వివిధ రకాల ఫ్లెక్సీలు చిరు వ్యాపారులకు శాపంగా మారుతున్నాయి. నెలలు [illegible] ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వాటిని తీయకుండా ఉండటంతో కొంత [illegible] పారులు వారు బండ్లను కూడా పెట్టుకోలేని పరిస్థితి [illegible] ఏర్పడింది. ఫ్లెక్సీలు కట్టుకోవడంలో తప్పులేదు [illegible] ఎవరికి ఇబ్బంది కలగకుండా ఎలాంటి నష్టం [illegible] పైకి కట్టుకుంటే ఇటు చిరు వ్యాపారులు కూడా వారి [illegible] యాన్ని కొనసాగించుకొని జీవనోపాధిని పొందు [illegible] కాకుండా గత కొన్ని నెలలు నుండి మున్సిపాలిటీలో [illegible] లు పెట్టినట్లే ఉంటున్నాయి. ఎవరిని ఏమని అడగలేని పరి [illegible] చిరు వ్యాపారులు ఎవరికి చెప్పుకోలేక చిందరవందర అవుతున్నారు. రోజువారి డబ్బులు కట్టుకునే చిరు వ్యాపారులు ఎంతోమంది ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు వైరా రింగు రోడ్డు వద్ద ఉన్న ఫ్లెక్సీల ఏర్పాటుపై ప్రత్యేక చొరవ చూపిప్రజలకు ఇబ్బంది కలగకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలి. లేదా ఫ్లెక్సీలు కట్టేటప్పుడు చిరు వ్యాపారులకి, ట్రాఫిక్ నిబంధనలకు ఇబ్బంది కలగకుండా పైకి ఉండేవిధంగా కట్టుకుంటే చిరు వ్యాపారులు కూడా మంచిదని పలువురు సూచిస్తున్నారు.



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో ఫ్లెక్సీల ఏర్పాటు చిరు వ్యాపారులకు శాపంగా మారింది అనే శీర్షికను ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురించగం జరిగింది. ఈ కథనానికి స్పందించిన అధికారులు శుక్రవారం స్థానిక రింగు రోడ్డు వద్ద ఉన్న ఫ్లెక్సీలతో పాటు ఇతర ప్రాంతాల్లోని ప్రేక్షకులను కూడా మున్సిపాల్ సిబ్బంది తొలగించారు. గత కొన్ని నెలలుగా రింగు రోడ్డు వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తీయకుండా ఉండటంతో చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శుక్రవారం మున్సిపాల్ సిబ్బంది ఫ్లెక్సీలు తొలగించడం పట్ల చిరు వ్యాపారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా వ్యాపారాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని, ఫ్లెక్సీలు తొలగింపుతో మరల మా ఉపాధి కొనసాగుతుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**ప్రజాపక్షం/వైరా:** వైరాలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం కులదేవత వాసవి మాత పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ వాసవి మాత అభిషేకాలు మహా మంగళహారతి అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు కుంకుమార్చన భజనలు ప్రదక్షిణలు చేశారు. ఈ వేడుకల్లో వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల శ్రీనివాసరావు, నూకల వాణిశ్రీ, మిట్టపల్లి కిరణ్, కొల్లా రాంబాబు, నూకల ప్రసాదరావు, నూకల అన్నపూర్ణ, వనమా మణికుమారి, రంగా వాసవి, మిట్టపల్లి మహాలక్ష్మి, మిట్టపల్లి మంజుల, రాయల రోజా, రాయల అన్నపూర్ణ, రావుపూడి రజిని, అనుమోలు సుజాత, గజ్జల మణి, కొదుమూరి భాగ్యలక్ష్మి , రాయల విజయలక్ష్మి , వజినేపల్లి సునీత, అనుమోలు రజిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాయుద్ధ నౌక ప్రజాగాయకులు గద్దర్ జయంతి



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల కేంద్రం అంబేద్కర్ నగర్‌లోని ప్రజాయుద్ధ నౌక ప్రజా గాయకులు గుమ్మడి గద్దర్ 77వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మాల మహానాడు మండల అధ్యక్షులు కర్నపల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శి వేమూరి సత్యం, భద్రాద్రి జిల్లా పాదయాత్ర బాధ్యులు పరమ ప్రభాకర్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా నూతన ప్రజాస్వామిక, విప్లవ భావజాలం వర్ధిల్లాలని, బోధించు సమీకరించు పోరాడు అనే నినాదంతో రాజ్యాంగం పరిరక్షణ సమితి కార్మిక, కర్షక, మహిళా సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాల అభిమాన ప్రజాగాయకుడు, యోధుడు, పోరాట వీరుడు గుమ్మడి గద్దర్ జయంతి వేడుకలను, జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, భద్రాద్రి జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణ మూర్తి ఆదేశాల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మాల మహానాడు జిల్లా సభ్యులు ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం ప్రజా స్వేచ్ఛ సమానత్వం కోసం ఆయన గొంతుక గలాన్ని విప్పుతూ, దేశ, రాష్ట్ర ప్రజలందరికీ మార్గదర్శిగా నిలిచారని, రాజకీయాలకతీతంగా కులమతాలకతీతంగా, దేశం కోసం, ప్రజల శ్రేయస్సును కోరుతూ వివిధ రంగాల్లో రాణించిన మహనీయుల మధుర స్మృతులను స్మరించుకోవడం మనందరి బాధ్యతనని తెలిపారు. రాజకీయ, పలు రంగాల్లోనూ, దేశ సేవకులతో రాణించిన గొప్ప నాయకులు, కళ రంగాల సేవకులన ఎలాంటి రాజకీయ స్వలాభంతో కొలమానంగా చూడరాదని, వారి ప్రతిభను మాత్రమే భారత ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపును ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మలిపెద్ది అబ్బాస్, బొబ్బిలి జీవన్, రత్తయ్య, బబ్బులు, చంద్రబాబు, నిట్ట ప్రవీణ్, చిరంజీవి, డాగూర్, జార్జి, ప్రతాప్, యాకయ్య, గాదుదుల ప్రవీణ్, భూషణం, ఏలియా, రాములు, జార్జి, కరకపల్లి చంటి, నవీన్, గాదుదుల ప్రసాద్, స్వామిదాసు, శేఖర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైరా ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన డిఎంహెచ్‌ఓ కళావతిబాయి



**ప్రజాపక్షం/వైరా:** ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ, ఎన్‌హెచ్‌ఎం ప్రోగ్రాం ఆఫీసర్ దుర్గా, వైరా పిహెచ్‌సిని సందర్శించారు. నేటి నుండి ఫిబ్రవరి13వరకు జరిగే లెప్రెసి సర్వే గురించి చర్చించచారు. కానన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేటట్లు చూడాలని సూచించారు. స్టాఫ్‌తో మీటింగ్ ఏర్పాటు నిర్వహించి ప్రజలకు అందుతుతున్న సేవలు గురించి తెలుసుకున్నారు. జిల్లా మలేరియా అధికారి మలేరియా డెంగ్యూ, ఫైలేరియా కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ టి.ఉదయలక్ష్మి, సూపర్‌వైజర్ , ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ వైభవం నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/వైరా:** వాసవి క్లబ్ వైభవం వైరా నూతన కమిటీకి అన్ని విధాలుగా సహకరించి వారు మంచి కార్యక్రమాలు చేసేవిధంగా ప్రోత్సహిస్తామని జిల్లాలో ఒక ప్రత్యేక గుర్తింపు పొందే విధంగా వారు చేసే సేవా కార్యక్రమాలు ఉండాలని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కొత్తా వెంకటేశ్వరరావు అన్నారు. వైరా నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా ధృవపత్రాన్ని అందజేస్తూ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన రాయల నాగేశ్వరరావు, కార్యదర్శిగా గొండెల రవి, కోశాధికారిగా మైలవరపు శ్రీనులను వారు అభినందించారు. జిల్లా ఆఫీసర్లుగా గ్రంధి ప్రవీణ్, జిల్లా జాయింట్ కార్యదర్శిగా పెనుగొండ ఉపేంద్రరావును నియమించారు. ఈ కార్యక్రమంలో వాసవిఇ క్లబ్ మాజీ గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు మాడిశెట్టి వరప్రసాద్, బచ్చు మురళి తదితరులు పాల్గొన్నారు.

# ముళ్ళపాటి సీతారాములు, విజయలక్ష్మి దంపతులను సన్మానించిన కెటిఆర్



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ పదవి ముగిసిన సందర్భంగా బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మున్సిపాల్ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హైదరాబాద్‌లో తెలంగాణ భవన్ నందు జిల్లా అధ్యక్షుడు తాతా మధుతో కలిసి తొలి మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, విజయలక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు.

# మాజీ ఎమ్మెల్యే సండ్రకు తప్పిన పెనుప్రమాదం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ వద్ద మాజీ ఎమ్మెల్యే టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సండ్రా వెంకటవీరయ్యకు పెనుప్రమాదం తప్పింది. ఖమ్మంలో మీడియా సమావేశం ముగించుకొని ఖమ్మం నుండి సత్తుపల్లి వెళుతున్న సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకటవీరయ్య కారును వెనుక నుండి వస్తున్న మరో కారు ఢీకొట్టింది. సండ్రా వెంకటవీరయ్య కారు డ్రైవర్ ఒక్కసారిగా పక్కకు కారు తప్పించడంతో పెనుప్రమాదం తప్పిందిచ కారు డ్యామేజ్ మాత్రమే అయింది. ఎవరికి ఎలాంటి హాని జరగలేదు.

# సన్నబియ్యం పరిశీలన



**ప్రజాపక్షం/వైరా:** వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్ నందు ఉన్న సివిల్‌సప్లై గౌడాన్‌ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గౌడాన్‌లో ఉన్న బియ్యం నిల్వలను పరిశీలించారు. అనంతరం రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో త్వరలోనే రేషన్ దుకాణాల ద్వారా కార్డుదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని, రాష్ట్రంలో గిడ్డంగుల సంస్థ గౌడాన్‌లో మిల్లర్లు అప్పగిస్తున్న బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు. రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మేడా రాణికి నివాళి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం విప్పలమడక గ్రామంలో ఇటీవల దిశా రిపోర్టర్ వైరా నియోజకవర్గ ఇంచార్జి మేడా సంపత్ మాతృమూర్తి మేడా రాణి మరణించారు. విషయం తెలుసుకున్న వైరా సిఐ నునావత్ సాగర్ శుక్రవారం విప్పలమడక వెళ్లి మేడా రాణి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మేడా రాణి భర్త మేడా శ్రీనివాసరావును, దిశా రిపోర్టర్ మేడా సంపత్‌ను, ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ మేడా ప్రసాద్‌ను సిఐ సాగర్ పరామర్శించారు.

# అనాథ పిల్లలను లాలించి, పెంచి పెద్ద చేయాలి

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**ప్రజాపక్షం/భద్రాచలం :** అనాథులుగా ఉన్న చిన్న పిల్లలను, అంగవైకల్యం ఉన్న పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించి లాలించి పెంచిపెద్ద చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం స్థానిక బ్రిడ్జీ సెంటర్‌లో ఉన్న శిశుగృహ అనాథపిల్లల ఆశ్రమాన్ని ఆయన ఆకస్మికంగా ఆయన సందర్శించారు. ఆశ్రమంలో ఏర్పాట్లు, పిల్లలకు అందుతున్న సదుపాయాలను గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాథపిల్లలను పెంచి పోషించేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, పిల్లలకు అనాథలు అనే ఆలోచన రాకుండా సిబ్బంది ప్రేమానురాగాలు చూపించాలన్నారు. అనాథలుగా తిరుగుతున్న వారు జిల్లాలో కనిపిస్తే వెంటనే అనాథశ్రామంలో చేర్పించాలన్నారు. చేర్పించినంత మాత్రాన బాధ్యత తీరలేదని, అప్పుడప్పుడు పరిశీలించాలని తెలిపారు. అనంతరం పిల్లలతో మమేకమై మాట్లాడిన ఆయన మీకు మీమున్నాం మీరు అనాథలు కాదు అంటూ నచ్చచెప్పి చక్కగా చదువుకుని జీవితంలో పైకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ హరికుమారితో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశావహుల వరాల వరద

**-నోటిఫికేషన్‌కు ముందే మొదలైన ప్రచారం**



**ప్రజాపక్షం/కారేపల్లి :** ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రచారం షురువైంది. ఆయా రిజర్వేషన్లకు అనుగుణంగా నిలబడాలనుకునే అభ్యర్థులు ఓటర్లపై వరాల వర్షాన్ని కురిపిస్తున్నారు. నేను గెలిస్తే అది చేస్తాం ఇది చేస్తామంటూ ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. కారేపల్లి మండలంలో ఈ జోరు మామూలుగా లేదు. తనను సర్పంచ్‌గా గెలిపిస్తే అయ్యగార్లకు, పాస్టర్లకు, ముస్లిం పెద్దలకు ఏడాదికి ఇంత చొప్పున నజరానాలు ప్రకటిస్తున్నారు. మరో సర్పంచ్ ఆశావాయి మరో అడుగు ముందుకేసి తనను సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రతి ఆడపిల్ల పెళ్లికి రూ. 10వేలు అందజేస్తానని ప్రకటించారు. ఇలా ఆశావాహులు వరాల వర్షం కురిపిస్తున్నారు. బహుశా రాష్ట్రస్థాయిలో మంత్రులు ముఖ్యమంత్రులు కూడా ఇవ్వలేని వరాలను సర్పంచ్ గా పోటీ చేయదల్చిన వారు ఇస్తున్నారు. ఇదిలా ఉండగా ఇందులో కొంత మందికి గ్రామ పంచాయతీ పాలనకు సంబంధించి కనీస అవగాహన లేదని ఇటువంటి వారిని ఎన్నుకుంటే ప్రమాదం తప్పదని మరి కొందరు హెచ్చరిస్తున్నారు. మొత్తంగా తొందరపడి కూస్తున్న ఈ కోయిలకు సానుకూల పరిస్థితి ఏర్పడుతుందో, రిజర్వేషన్ సహా ఇతరత్రా ప్రతికూల పరిస్థితులు ఏర్పడతాయో వేచి చూడాలి.

# ఘనంగా వాసవిమాత ఆత్మర్పణ దినోత్సవం




**ప్రజాపక్షం/ మధిర :** మధిర గ్రేటర్ వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్, వాసవి క్లబ్ యూత్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మరణ దినోత్సాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మధిర మెయిన్‌రోడ్డులోని వినాయకుని దేవాలయం వద్ద వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పసుపు కుంకుములు, చీర సారేతో ప్రదర్శనగా ఆర్యవైశ్యులు, మహిళలు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి సమర్పించి పతకావిష్కరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు కోన శ్రీనివాసరావు, కార్యదర్శి కేతేపల్లి సురేష్, కోశాధికారి చల్ల కుసుమ, వనితా, వాసవి క్లబ్ అధ్యక్షురాలు సముద్రాల కళ్యాణి, సుభద్రకుమారి, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరావు, కార్యదర్శి చారుగుండ్ల విజయ్‌కుమార్, కోశాధికారి దాచేపల్లి హర్షవర్ధన్, ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు కురువెళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులకు సన్మానం



**ప్రజాపక్షం/ఖమ్మం(క్రైం) :** ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులకు పోలీసు కమిషనర్ సునిల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. స్థానిక పోలీసు కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సిపి పాల్గొని మాట్లాడారు. ఎంతో కాలంగా వివిధ స్టేషన్లు, విభాగాలలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి అధికారుల మన్ననలు పొందారని కొనియాడారు. విధినిర్వాహణలో తోడ్పాటునందించిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుటుంబ సభ్యులతో బావి జీవితాన్ని సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో సిసిఆర్‌బి, సిటిసి, పిసిఆర్ ఎస్ఐలు డి.వెంకటేశ్వర్లు, సిహెచ్ లింగయ్య, ఎంఏ రావుఫ్, కె వి కృష్ణరావు, ఆర్ఎస్ఐ బి మంగయ్య, సిసిఆర్‌బి, ఖమ్మం త్రీటౌన్ ఏఎస్ఐలు జె.మురళికృష్ణ, ఎం.బాబు, ఏఆర్ ఎస్ఐ ఆర్ నాగేశ్వరరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు, వైరా ఏసిపి రహెమాన్, ఆర్మిరిజర్వ్ ఏసిపి నర్సయ్య, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కామరాజు, పోలీసు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, పంతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిటిసి స్థానాలు సర్దుబాటు



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** ప్రభుత్వం అశ్వారావుపేట మేజర్ గ్రామపంచాయతీకి మున్సిపల్ హోదా కల్పించటంతో ఎంపిటిసి స్థానాలను సర్దుబాటు చేస్తున్నట్లు ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ రాజకీయ పార్టీల నేతలకు సూచించారు. అశ్వారావుపేట, గుర్రాలచెరువు, పేరాయిగూడెం గ్రామపంచాయతీల పరిధిలో 8 ఎంపిటిసి స్థానాలను తొలగిస్తున్నామని, వీటి పరిధిలో ఉన్న పాత అల్లిగూడెంపంచాయతీని ఊట్లపల్లి ఎంపిటిసి స్థానం వేదాంతపురం గ్రామపంచాయతీ ఓరట్లను వినాయకపురం ఎంపిటిసి స్థానాల్లో కలుపుతున్నట్లు వివరించారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఎంపిటిసి స్థానాల సర్దుబాటుపై రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం



**ప్రజాపక్షం / పాల్వంచ :** మండల పరిధి కేపి, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) లో శుక్రవారం అమ్మవారికి పంచామృతములతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్ కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారిని ఎన్.రజనీకుమారి, భక్తులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంట పొలాలను కాలుష్యం నుంచి కాపాడాలి

**ప్రజాపక్షం/నేలకోండపల్లి :** మండలంలోని అప్పలనరసింహపురం లో ఫ్యాక్టరీ వలన దెబ్బతింటున్న పంట పొలాలను బీజేపీ ప్రతినిధి బృందం శుక్రువారం పరిశీంచారు. ఈ సందర్భంగా బాజేపి మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడారు....స్థానిక ఫ్యాక్టరీ వలన ఏర్పడే పొల్యూషన్ వలన పంటలతో పాటు, పశువుల ఆనారోగ్యం పాలవుతాయని అన్నారు. కాలుష్యం వలన క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. గ్రామంలో ప్రత్యక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ మోహిద్దున్, కళ్యణం నాగేశ్వరరావు, మల్లెబోయిన గోవిదరరావు, హర్ష, రమేష్, స్థానిక రైతులు పాల్గోన్నారు.

## నేడు కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పర్యటన

**ప్రజాపక్షం/భద్రాచలం :** తెలంగాణ కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ శనివారం జిల్లాలో పర్యటిస్తారని లీగల్ సెల్ వైస్ చైర్మన్ బి సంజయ్ కుమార్ తెలిపారు. తొలుత భద్రాచలం పట్టణంలోని న్యాయవాదులతో భేటీ అయిన తర్వాత కొత్తగూడెం చేరుకుంటారని, కొత్తగూడెంలోని న్యాయవాదులతో ఇష్టాగోష్టి సమావేశం తర్వాత ఖమ్మం జిల్లాలో పర్యటిస్తారని చెప్పారు.

## ఘనంగా వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఆర్యవైశ్యుల కుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఎర్రుపాలెంలోని శివాలయంలో శుక్రవారం మండల వాసవి క్లబ్ శాఖ, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు ఆలయంలో వాసవి మాత చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. వచ్చిన మహిళలకు పసుపు, కుంకుములు, తాంబూలాలు, ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రొగ్రాం కోఆర్డినేటర్ కొప్పు పరమేశ్వరరావు, జోనల్ కార్యదర్శి దొడ్డ సంధ్య, ఎర్రుపాలెం వాసవి క్లబ్ అధ్యక్షులు దూపకుండ్ల వెంకట అప్పారావు, కేతేపల్లి నర్సింహారావు, దొడ్డ అశోక్, కొప్పు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో విద్యుత్ వాడకాన్ని తట్టుకునేందుకు నియంత్రికలు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి, కల్లూరు, బత్తులపల్లి విద్యుత్ ఉపకేంద్రముల పరిధిలో ఉన్న గ్రామాలలో చిన్న కోరుకొండి, చెన్నూరు, రావికంపాడు, తెలగారం, మర్లపాడు,పెద్ద కోరుకొండి తదితర గ్రామాలలో పెద్ద కోరుకొండి పరిధిలో ఉన్న గ్రామాలలో 15 లక్షలతో విద్యుత్ నియంత్రకలు విద్యుత్ పోల్స్ ఏర్పాటు, కల్లూరు ఉపకేంద్రం పరిధిలో 15 గ్రామాలలో 15 లక్షల విలువచేసే నియంత్రకలు విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయడం బత్తులపల్లి ఉపకేంద్రం పరిధిలో కూడా నియంత్రికలు ఏర్పాటులో వోల్టేజ్ ని తట్టుకునేందుకు ముందస్తుగా గ్రామాలలో వినియోగదారులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు రామిరెడ్డి వెంకట్ లు తెలిపారు.

## చింతకాని ఇంచార్జ్ ఎంపీడీవోగా రమాదేవి



**ప్రజాపక్షం/చింతకాని:** చింతకాని ఇంచార్జ ఎంపీడీవోగా బోనకల్ ఎంపీడీవో ఆర్ రమాదేవి శుక్రవారం సాయంత్రం భాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు చింతకాని ఎంపీడీవోగా విధులు నిర్వర్తించిన ఆర్.రామయ్య శుక్రవారం పదవీవిరమణ పొందగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పూర్తి అదనపు భాధ్యతలతో రమాదేవి చింతకాని ఎంపీడీవోగా విధుల్లో చేరారు.

## ఎలక్షన్ డిటిగా హుస్సేన్




**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** ఎలక్షన్ డిటిగా ఎస్‌డి.హుస్సేన్ చేరారు. ఆయన ఖమ్మం నుండి బదిలీపై వచ్చారు. ఈ మేరకు శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ పి.కృష్ణప్రసాద్‌కు రిపోర్టు చేశారు. ఇప్పటి వరకు టిడి రామకృష్ణ ఎలక్షన్ డిటి అదనపు బాధ్యతలు నిర్వహించారు.

# ఎస్సి రిజర్వేషన్ అమల్లో కాంగ్రెస్ దొంగాట

**-విలేకరుల సమావేశంలో మాజీ ఎంఎల్ఎ సండ్ర**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఎస్సి రిజర్వేషన్ అమలు చేసి మాదిగ సామాజిక వర్గాలకు న్యాయం చేయాలన్న సుప్రీం కోర్టు తీర్పును నిర్లక్ష్యం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దొంగాట ఆడుతుందని మాజీ ఎంఎల్ఎ సండ్ర వెంకటవీరయ్య ఆరోపించారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ అమలు చేయడం లేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పును అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు తప్ప దానిని అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు పదవులు ఇవ్వడం లేదని రాష్ట్రంలో కీలకమైన ఉప ముఖ్యమంత్రి, అసెంబ్లీ స్పీకర్ పదవిని ఖమ్మంజిల్లాలో రెండు ఎంఎల్ఎ స్థానాల్లోనూ మాదిగలకు ఒక్కటి కూడా ఇవ్వకుండా అన్యాయం చేస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్ సారధ్యంలో ఎస్సి వర్గాల ఉన్నతి కోసం దళితబంధు, ఎస్సి కార్పోరేషన్ నిధులు, 1025 గురుకులాలు, రెసిడెన్షియల్‌ను ఏర్పాటు చేశారని సండ్ర తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలపై శ్రద్ధ వహించడం లేదన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించి దేశానికే తలమానికంగా కేసిఆర్ ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి దళితుల పట్ల కేసిఆర్‌కు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో ఎస్సి, ఎస్టిలకు లక్ష అదనంగా ఇస్తామని ప్రకటించి అమలు చేయడం లేదని ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎకరం లోపు భూమి కలిగిన రైతులకు వర్తింపజేయాలన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నేతలే పోటీ సభలు నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు. ఎస్సి వర్గీకరణను తక్షణమే అమలు చేసి ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో దామాషా పద్ధతిలో అమలు చేయాలని సండ్ర డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంఎల్ఎ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, పగడాల నాగరాజు, బెల్లం వేణు, శీలంశెట్టి వీరభద్రం, బొమ్మెర రామ్మూర్తి, బిచ్చాల తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను వెలికితీసేందుకే ప్రతిభా పరీక్షలు

**-విద్యార్థులు పరీక్షల ద్వారా మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలి**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ తెలిపారు. ప్రతిభా పరీక్షల ద్వారా విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకుని మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవచ్చునని ఆయన తెలిపారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే పదవ తరగతి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం, స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించి ఎందరినో అత్యున్నత మేధావులుగా తీర్చిదిద్దిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన తెలిపారు. విద్యా రంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏఐఎస్ఎఫ్ పని చేస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏఐఎస్ఎఫ్ చేస్తున్న కృషి హర్షణీయమన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పదవ తరగతి టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతిభా పరీక్షల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న భయాన్ని పొగెట్టేందుకు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడేవిధంగా పరీక్షలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శులు నాగులమీరా, శివానాయక్, వంశీ, హరికృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాంట్‌ఫోర్ట్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని గుట్టలబజార్‌లోని మాంట్‌ఫోర్ట్ హైస్కూల్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మాంట్‌ఫోర్ట్ హైస్కూల్ స్థాపించి 60 సంవత్సరాలు అయిన సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ వేడుకలకు డిఈవో సోమశేఖర శర్మ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో పాటు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యాబోధన అందించాలని సూచించారు. పాఠశాలకు సంబంధించి వార్షిక నివేదికను సభలో ప్రవేశపెట్టారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడంతో ఆనందోత్సవాల మధ్య సరదాగా గడిపారు. కుశల ప్రశ్నలు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్‌పాల్, బ్రదర్ జోష్, బ్రదర్ థామస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో టిఎన్‌టియుసి విజయం





**-ఐటీసీలో హరిప్రసాద్ జయకేతనం**

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** భద్రాద్రి పేపర్ బోర్డు లిమిటెడ్ కంపెనీలో శుక్రవారవ రసవత్తంగా జరిగిన ట్రేడ్ యూనియర్ ఎన్నికల్లో టిఎన్‌టియూసి మిత్రపక్షాల యూనియన్ విజయం సాధించింది. ఈ ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో సుమారు 1253 ఓట్లు ఉండగా, అందులో మూడు ఓట్లు మురిగి పోయ్యాయి. టిఎన్‌టియూసికి 480 ఓట్లు రాగా, ఐఎన్‌టియూసికి 420 ఓట్లు, బిఆర్‌టియుకి 310 ఓట్లు రాగా ప్రత్యర్థి అయిన ఐఎన్‌టియూసిపై సుమారు 60 ఓట్లు మెజార్టీతో టిఎన్‌టియూసి జయకేతనం ఎగురవేసింది. ట్రేడ్ యూనియన్ ఎన్నికల అధికారికంగా ప్రకటించారు. ట్రేడ్ ఇండియన్ ఎన్నికల్లో కార్మికులు కనకమేడల హరిప్రసాద్ వైపు మొగ్గ చూపారు. అధికారికంగా గెలుపు ప్రకటించిన వెంటనే కుంకాలు జల్లుకొని, టపాసులు పేల్చుకొని భారీగా విజయ ర్యాలీని నిర్వహించారు. అయితే గతంలో చిన్న యూనియన్‌గా ఉన్న బిఆర్‌టియూ ఐటిసిలో 310ఓట్లు సాధించి పెద్ద యూనియన్‌గా అవతరించింది. రాష్ట్రంలో అధికారంలోకి ఉండి కూడా ఐటిసి ఎన్నికల్లో ఐఎన్‌టియూసి విజయం సాధించక పోవడంపై నాయకుల వైఫల్యం కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నూతన కమిషనర్‌గా నరసింహ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి మున్సిపాలిటీ నూతన కమీషనర్‌గా కోండ్రా నరసింహ శుక్రవారం బాద్యతలు స్వీకరించారు. గతంలో పరకాల మున్సిపాలిటీలో కమీషనర్‌గా భాద్యతలు నిర్వహించిన కోండ్రా నరసింహ, ఒక నెల నుండి వెయిటింగ్ లిస్ట్ లో ఉన్నారు. ఈ సమయంలో సత్తుపల్లి మున్సిపాలిటీకి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సత్తుపల్లి మున్సిపాలిటీ కమీషనర్‌గా విధులు నిర్వహించిన ఎం.రవిబాబును వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీకి బదిలీ చేశారు. కోండ్రా నరసింహ స్వగ్రామం నల్లగొండ జిల్లా నకిరేకల్. ప్రజలకు మెరుగైన సేవలందిస్తానన్నారు.

# బోళ్ళ సూరిబాబును పరామర్శించిన టిజిఐడిసి చైర్మన్ మువ్వా



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండలం భీమవరం గ్రామంలో బోళ్ల సూరిబాబు మాతృమూర్తి బోళ్ల సావిత్రమ్మ ఇటీవల మరణించగా, విషయం తెలుసుకున్న టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు శుక్రవారం వారి నివాసానికి చేరుకుని సావిత్రమ్మ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మువ్వా విజయబాబు వెంట పొంగులేటి, మువ్వా అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మండలి కోడ్ కూసింది.. ముసుగు పడింది...



**ప్రజాపక్షం/కల్లూరు:** త్వరలో జరుగునున్న శాసనమండలి ఎన్నికలకు గాను ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను తొలగించడం, విగ్రహాలకు ముసుగులు తొడగడం, గ్రామపంచాయతీల కార్యదర్శుల ఆధ్వర్యంలో శుక్రవారం చేశారు. మండల పరిధిలోని చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, పోచవరం, వెంకటాపురం, లింగాల, కల్లూరు, బత్తులపల్లి ,పేరువంచ, చెన్నూరు తదితర గ్రామాలలో ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు సిబ్బంది ఫ్లెక్సీలను తొలగించి పంచాయతీ కార్యాలయంలో భద్రపరిచారు. అదే విధంగా గ్రామాలలో ఎన్నికల కోడ్ పట్ల గ్రామపంచాయతీల కార్యదర్శులు సిబ్బంది అమలుపరుస్తున్నారు. చర్యలు తప్పవని అని హెచ్చరిస్తూ అవగాహన కల్పిస్తున్నారు.

# పోస్టల్ శాఖ బీమా పంపిణీ



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామానికి చెందిన చిన్నోల త్రివేణి గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించడం వలన ఆమె పోస్టల్ శాఖలో 11000 ప్రీమియం చెల్లించి అకస్మాత్తుగా మరణించడం వలన నామిని అయిన భర్త చిన్నాల అశోక్ కు లక్ష 15,000 సత్తుపల్లి పోస్టల్ ఇన్స్పెక్టర్ రాజేష్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ శాఖలో బీమా పథకాన్ని ఉపయోగించడం ద్వారా కుటుంబాలు ధీమాగా ఉండవచ్చునని ప్రతి ఒక్కరూ పోస్టల్ శాఖలో బీమా చెల్లించి కుటుంబానికి ఆదరణగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పియం రామకృష్ణ యం వో రాజా, చిన్న కోరుకొండి బిపిఎం కోమలి, అసిస్టెంట్ బిపిఎం రామకృష్ణ, తపాలా సిబ్బందిని గ్రామ ప్రజలు డివిజన్ పోస్టల్ అధికారులు వారిని అభినందించారు.

# మండల స్థాయి ఫిజిక్స్ ప్రతిభా పాటవ పరీక్ష



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి ఫిజిక్స్ టాలెంట్ టెస్ట్ పరీక్ష జరిగింది. పలు పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు హాజరై తమ ప్రతిభను చాటారు. ఇంగ్లీష్ మీడియం నుండి మొదటి బహుమతి బాలికల ఉన్నత పాఠశాల కె ఉమా చంద్రిక, ద్వితీయ బహుమతి పేరువంచ కే అర్చన, తృతీయ బహుమతి చంద్రుపట్ల స్కూలుకు చెందిన వి చైతన్య విజేతలుగా నిలిచారు. తెలుగు మీడియం నుండి జై భార్గవ్, టీ భవ్య, తృతీయ బహుమతి ఎన్ కీర్తి లు సాధించారు. వీరందరూ త్వరలో జరిగే జిల్లాస్థాయిలో పాల్గొన్నట్లు మండల విద్యాశాఖ అధికారి నివేదిత తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి , కృపాకర్, అనిత, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.